# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

బుధవారం | 11 సెప్టెంబర్ 2024 | పేజీలు 8




నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

## నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన..

# అదనపు కలెక్టర్..

### కాప్రా, సఫిల్ గూడ, అల్వాల్ చెరువులు సందర్శించిన జేసి విజయేందర్ రెడ్డి..

### ఎన్ని క్రేన్‌లు ఉపయోగిస్తున్నారని, చెరువుల లోతు ఎంతుందని అడిగి తెలుసుకున్నారు..





**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 10:** గణేష్ నిమజ్జనానికి చెరువుల్లో ఏర్పాటు చేసిన పనులను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పరిశీలించారు.. వినాయక నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కాప్రా, సఫిల్ గూడ, అల్వాల్ చెరువులను అదనపు కలెక్టర్ మంగళవారం సందర్శించారు.. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిమజ్జనం ఏర్పాట్లు ఏవిధంగా జరుగుతున్నాయని ప్రత్యేక అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువులలో లోతు ఎంతవరకు ఉందని, ఎన్ని క్రేన్లను ఏర్పాటు చేస్తున్నారని అడిగారు.. అవసరమైతే అదనపు ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు.. ప్రతి చెరువు వద్ద తప్పనిసరిగా సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టరు తెలిపారు.. ప్రజలకు అవసరమైన మేరకు మోబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జన కార్యక్రమానికి ఎలాంటి అంతరాయం కలుగకుండా చూడాలని అదనపు కలెక్టర్ ప్రత్యేక అధికారులను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటి కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, రాజు, తహసీల్దార్లు సుచరిత, రాములు, పోలీసు, ట్రాఫిక్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు



## టౌన్‌ప్లానింగ్

# నిర్లక్ష్యం..

గాగిల్లాపూర్‌లో విద్యుత్ ఘాతుకానికి గురైన అక్రమ నిర్మాణం..




- హై టెన్షన్ విద్యుత్ ఘాతానికి భవన నిర్మాణ కార్మికునికి గాయాలు..
- ఇటు అనుమతులు తీసుకోలేదు.. అటు నిబంధనలు పాటించలేదు..
- విఠలయ్యా అనే సెంట్రింగ్ కార్మికునికి విద్యుత్ కేబుల్ తగిలి షాక్..
- గాయాలైన కార్మికుడిని సూరారం మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించి చికిత్స..


**దుండిగల్, పెన్ పవర్, సెప్టెంబర్ 10:** దుండిగల్ మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం ఓ భవన నిర్మాణ కార్మికుడు విద్యుత్ ఘాతానికి గురై తృటిలో ప్రాణాపాయం తప్పింది..వివరాల్లోకి వెళ్ళితే.. దుండిగల్ మున్సిపల్ పరిధిలోని గాగిలాపూర్ గ్రామంలో ఓ వ్యక్తి కనీస నిబంధనలు పాటించకుండా అక్రమంగా బహుళ అంతస్తుల భవనం నిర్మిస్తున్నాడు.. విఠలయ్యా(45) అనే సెంట్రింగ్ కార్మికుడు మంగళవారం సెంట్రింగ్ ఏర్పాటు చేస్తుండగా పక్కనే ఉన్న "హై టెన్షన్" విద్యుత్ వైర్‌లు తగిలి షాక్ కొట్టడంతో కిందపడి తీవ్రంగా గాయాలు అయినట్లు స్థానికులు పేర్కొన్నారు.. సదరు నిర్మాణ దారుడు ఎలాంటి అనుమతులు తీసుకోక పోగా..! పక్కనే ఉన్న హెవీ ఓల్టేజ్ విద్యుత్ తీగలకు కనీస దూరం పాటించకుండా..! బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టి కార్మికునికి విద్యుత్ షాక్ కొట్టడానికి కారణం అయ్యాడని స్థానికులు ఆరోపిస్తున్నారు.. హై టెన్షన్ వైర్లు తగిలి షాక్‌తో భవనం మూడవ అంతస్తు పై నుండి కిందపడి తీవ్రగాయాల పాలయ్యాడు.. దీంతో స్థానికులు హుటాహుటిన చికిత్స నిమిత్తం మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు, కాగా విఠలయ్యా పరిస్థితి విషమంగానే ఉందని వైద్యులు తెలిపినట్లు సమాచారం.. మరోవైపు పర్మిషన్ లేకుండా బిల్డింగ్ నిర్మిస్తున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారని, పలువురు విమర్శిస్తున్నారు.

# హైటెక్ సిటీ నాలాలపై హైడ్రా ఫోకస్

### పైలెట్ ప్రాజెక్టు కింద రెండు నాలాలపై సర్వే

### వారం రోజుల్లో పూర్తి చేసే ఛాన్స్

-3లో





## తెలంగాణ ప్రభుత్వ భవిష్యత్

# ప్రణాళికలు బాగున్నాయి







హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర 16వ ఆర్థిక సంఘం పర్యటన జరుగుతుంది. ఇందులో భాగంగా సీఎం రేంవత్ రెడ్డి, మంత్రులతో ఫైనాన్స్ కమిషన్ తో మంగళవారం భేటీ అయ్యారు. రాష్ట్రం ఆర్థిక వ్యవస్థపై ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ అర్వింద్ పణగారియా మీడియాతో మాట్లాడారు. అర్బన్ డెవలప్మెంట్ పై తెలంగాణ ఫోకస్ చేయడం అభినందనీయమన్నారు ఆయన. అర్వింద్ పణగారియా పర్యటనలో భాగంగా తెలంగాణ వారికి ఆరో రాష్ట్రమన్నారు.

-2లో

# నిమజ్జనం వద్ద గజీతగాళ్ళు తప్పనిసరి: కలెక్టర్ గౌతమ్..

## మేడ్చల్ జిల్లా షామీర్‌పేట్, మేడ్చల్ పెద్ద చెరువును సందర్శించిన కలెక్టర్ గౌతమ్ పోట్రు..





మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 10: గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా, సజావుగా నిర్వహించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని, ప్రత్యేక అధికారులను కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు.. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని సుతారి, శామీర్‌పేట్, మేడ్చల్ పెద్ద చెరువుల వద్ద నిమజ్జనం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ గౌతం పరిశీలించారు..ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ఏర్పాట్లు ఏవిధంగా జరుగుతున్నాయని ప్రత్యేక అధికారులను అడిగి తెలుసుకున్నారు.. ప్రతి చెరువు వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు.. చెరువుల లోతు ఎంతవరకు ఉందనే విషయాన్ని ముందస్తుగా అంచనాతో ఉండాలని, ప్రమాదాలు సంభవించకుండా గజీతగాళ్ళను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు.. ఎన్ని క్రేన్‌లు ఏర్పాటు చేస్తున్నారని, వినాయక విగ్రహాల నిమజ్జనానికి తగినన్ని క్రేన్‌లు సిద్ధం చేయాలని సూచించారు.. నిమజ్జనం తిలకించడానికి ప్రజలు ఎంత మంది వస్తారనే అంచనాతో సరిపడా మొబైల్ టాయిలెట్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాలు ఒకే చోట నిలిచిపోకుండా, దగ్గరలో ఉన్న చెరువులకు మళ్లించాలని కలెక్టర్ సూచించారు.

నిమజ్జన కార్యక్రమానికి ఎలాంటి అంతరాయం కలుగకుండా చూడాలని కలెక్టర్ గౌతమ్, ప్రత్యేక అధికారులకు సలహాలు, సూచనలు చేశారు.. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమీషనర్ స్వామి, మేడ్చల్ తహాసీల్దార్ సునీల్, ఇరిగేషన్ ఈఈ సునిత, ఎసిపి వెంకటరెడ్డి, ఎంపిడిఓలు వసంత లక్ష్మి, మమతాబాయి, పోలీసు, ట్రాఫిక్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









# తెలంగాణ ప్రభుత్వ భవిష్యత్ ప్రణాళికలు బాగున్నాయి

- మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రభుత్వంతో చాలా పారదర్శకంగా చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఆయన తెలంగాణలో ఉన్న భవిష్యత్ ప్రణాళికలు ఫైనాన్స్ కమిషన్ ను ఆకర్శించిందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమిషన్ ను కోరారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులపై రాష్ట్రం ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రవాటా నిధుల కేటాయింపుపై దృష్టి సారించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే వినతుల్లో ప్రజలకు ఉపయోగపడే పాలసీలను కేంద్రానికి సిఫార్సు చేస్తామన్నారు. రాష్ట్ర అవసరాలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లామని ఆర్థిక శాఖ మంత్రి భట్టీ విక్రమార్క అన్నారు. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను రూపొందించాలని కమిషన్ కు సూచించారు. ప్రత్యేక నిధులు రాష్ట్రానికి ఇవ్వాలని, తెలంగాణ ఆర్థికాభివృద్ధికి సహకరించాలని కమిషన్ ను కోరామన్నారు ఆర్థిక మంత్రి భట్టీ.

# ఘనంగా ఈసీఐఎల్ లో చాకలి ఐలమ్మ 39 వర్ధంతి





**మేడ్చల్ జిల్లా బ్యూరో పెన్ పవర్ సెప్టెంబర్ 10** తెలంగాణ రజక సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తా లో ని చాకలి ఐలమ్మ 39 వర్ధంతి ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే విరాహట్ అలీ, రాష్ట్ర కోశాధికారి మోతె వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి కార్పొరేటర్లు సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, ప్రభుదాస్, బొంతు శ్రీదేవి ఐలమ్మ విగ్రహానికి పూలమాలేసి ఘనంగా నివాళు లర్పించారు,

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్పూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక.. మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ.

నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి.

భావితరాలకు ఆ మహనీయురాలి చరిత్ర తెలువాలని పాఠ్యాంశంగా పెట్టి గౌరవించాలని తెలిపారు,



ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు పావని మణిపాల్ రెడ్డి ,కొత్త అంజిరెడ్డి, ప్రసాద్ , సీతారాం రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి నాగిళ్ల బాల్రెడ్డి, మహేందర్ రెడ్డి ,చంద్రశేఖర్, రాజన్న, నీరు కొండ సతీష్ బాబు , మోహన్ రెడ్డి, శరత్ రజనీకాంత్ రెడ్డి, రహీం తెలంగాణ రజక సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శనిగరం అశోక్ రాష్ట్ర అధ్యక్షులు ముంజంపల్లి రాములు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజు సోమయ్య రాష్ట్ర కార్యదర్శి సకినాల రవి. రాష్ట్ర కోశాధికారి జంజిరాల సత్యనారాయణ, యాకయ్య ,కొమురయ్య, కుమార్ రమేష్ , పగిండ్ల లింగయ్య మల్లంపల్లి కుమార్, సాయి , సంపత్ , వెంకట్,రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# హైటెక్ సిటీ నాలాలపై హైడ్రా ఫోకస్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఇప్పటికే చెరువుల ఎఫ్టీఎల్, బఫర్‌జోన్లలో ఆక్రమణను కూల్చేస్తున్న హైడ్రా ఇప్పుడు హైటెక్ సిటీలోని నాలాలపై ఫోకస్ పెట్టింది. బాడాబాబులు చెరువులు ఆక్రమించి కట్టిన బిల్డింగులు పడగొట్టిన ఆ సంస్థ ఇప్పుడు పైలెట్ ప్రాజెక్టు కింద ఇక్కడి రెండు నాలాలను సర్వే చేసేందుకు ఎంపిక చేసుకున్నట్టు సమాచారం. ఈ సర్వే ద్వారా ఈ నాలాలపై ఆక్రమణలను గుర్తించి ప్రభుత్వానికి నివేదికను అందజేసే అవకాశం ఉంది. తర్వాత సర్కారు ఆదేశాల మేరకు వాటిని ఏం చేయాలన్నది నిర్ణయిస్తారు. ఈ సర్వేకు వారం పట్టే అవకాశమున్నట్టు తెలుస్తుండగా, ఇప్పటికే హైడ్రా, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సోమవారం సమావేశమైనట్లు తెలిసింది.

**వర్షాలు కురిసే టైంలో ఈజీ**

ఇటీవల హైటెక్‌సిటీ పరిధిలో కురిసిన వర్షాలకు కొన్ని కాలనీలు మునిగాయి. కొద్దిరోజుల్లో మరో రెండు తుఫాన్లు వచ్చే అవకాశం ఉంది. ఇంకా భారీ వర్షాలు కురిసే అవకాశం కూడా ఉంది. దీంతో వానలు పడుతున్నప్పుడు హైటెక్‌సిటీ పరిధిలో ఉన్న ఆ రెండు నాలాల సమీపంలో ఉన్న ఏయే కాలనీలు మునుగుతున్నాయి? కారణాలేమిటి అనేది హైడ్రా తెలుసుకోనుంది. నీళ్లు నిండిన ప్రాంతాల్లో డ్రోన్లతో సర్వే చేసి ఆక్రమణలను గుర్తిస్తారు. తర్వాత కూల్చివేతలకు దిగబోతున్నారని తెలుస్తోంది.

**రాంనగర్ తరహాలోనే యాక్షన్ ఉంటుందా..?**

వారం క్రితం రాంనగర్ లోని ఓ నాలాపై బార్అండ్‌రెస్టారెంట్‌నిర్వహిస్తున్న రెండు ఫ్లోర్ల భవనాన్ని హైడ్రా కూల్చివేసింది. అయితే, ప్రస్తుతం హైడ్రా హైటెక్‌సిటీలోని రెండు నాలాలను పైలెట్‌ప్రాజెక్టు కింద సర్వే చేస్తుండడంతో ఇతర ప్రాంతాల్లో కూడా నాలాలపై దృష్టి పెడుతుందా అన్న చర్చ జరుగుతోంది. అయితే, రాంనగర్ లో కమర్షియల్‌అవసరాల కోసం ఏర్పాటు చేసిన బార్అండ్‌రెస్టారెంట్‌ను కూల్చివేశారని, పేదలు కట్టుకుని ఉంటున్న ఇండ్ల జోలికి రాకపోవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే, ఎక్కడైనా నాలాలు ఉప్పొంగడం వల్ల ఎవరికైనా ప్రాణనష్టం జరుగుతుందని భావిస్తే వారితో మాట్లాడి వారికి ఇష్టమైతే ప్రత్యామ్నాయం చూపించే అవకాశం ఉందని అంటున్నారు.

**కనుమరుగైన నాలాలు**

గ్రేటర్ పరిధిలో వెయ్యి కిలో మీటర్ల మేర వర్షపు నీటి కాల్వలుండగా..మేజర్ నాలాలు 398 కిలోమీటర్లు, పైపులైన్ డ్రైన్లు, చిన్న సైజు నాలాలు 600 కిలోమీటర్ల వరకు ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో నాలాలు పూర్తిగా కనుమరుగయ్యాయి.

ప్రస్తుతం ఉన్న నాలాలు చాలా ఏండ్ల కిందట నిర్మించినవి. రోజురోజుకు జనాభా పెరుగుతుండటంతో నాలాల్లోకి వస్తున్న వరద కూడా పెరిగిపోతోంది. మరో వైపు నాలాలు ఆక్రమిస్తుండడంతో వాటిని వెడల్పు చేసే అవకాశం లేకుండా పోతోంది. ఈ నేపథ్యంలో వరద ప్రవాహం పెరిగి కాలనీలు నీటమునుగుతున్నాయి.

## ఉప్పల్ లో నకిలీ వైద్యుడు అరెస్ట్

**మేడ్చల్ పెన్ పవర్ సెప్టెంబర్ 10:**ఉప్పల్ లో నకిలీ వైద్యుడిని పోలీసులు లు అరెస్టు చేసారు. అన్నపూర్ణ కాలనీ మండే మార్కెట్ లో భిక్షపతి ప్రయివేటు క్లినిక్ నడుపుతున్నాడు. ఎంబీబీఎస్ పేరుతో మణికంఠ పాలీ క్లినిక్ పేరుతో ఐదేళ్లుగా నదుపుతున్నాడు. నకిలీ వైద్యుడు భిక్షపతిని ఎస్వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఉప్పల్ పోలీసులు కేసునమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నారు..

## సర్టిఫికెట్స్ కోసం విద్యార్ది ధర్నా

**హైదరాబాద్ పెన్ పవర్ సెప్టెంబర్ 10:**హైదరాబాద్ రామంతపూర్ ప్రిన్సిటన్ డిగ్రీ కళాశాల వద్ద తన సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదంటూ హృదయ్ అనే విద్యార్థి ధర్నాకు దిగాడు. విద్యార్థికి ఎబివిపి మద్దతుగా నిలిచింది. కళాశాల ఫీస్ చెల్లించినా కూడా విద్యార్థికి సర్టిఫికెట్లు కళాశాల యాజమాన్యం ఇవ్వడంలేదు. 2020లో డిగ్రీ బీకాన్ మొదటి సంవత్సరం జాయిన్ అయ్యి హృదయ్ డిగ్రీ బీకామ్ పూర్తి చేసాడు. తన డిగ్రీ సర్టిఫికెట్లు ఇవ్వమని అడిగితే నెల రోజులుగా కళాశాల చుట్టూ తిప్పుతున్నాడు. విసిగిపోయిన విద్యార్థి హృదయ్, రెండు రోజుల క్రితం ఉప్పల్ పిఎస్ లో కళాశాలపై విద్యార్థి హృదయ్ పిర్యాదు చేసాడు.

## నాగార్జునసాగర్ ప్రాజెక్టు కు కొనసాగుతున్న వరద ప్రవాహం

**నల్గోండ పెన్ పవర్ సెప్టెంబర్ 10:**నాగార్జునసాగర్ కు వరద ప్రవాహం కొనసాగుతోంది. దాంతో 12 క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసారు. ఇన్ ఫ్లో :1,38,514 క్యూసెక్కులు. అవుట్ ఫ్లో : 1,38,514 క్యూసెక్కులు. పూర్తిస్థాయి నీటిమట్టం: 590.00 అడుగులు. ప్రస్తుత నీటి మట్టం: 589.00 అడుగులు. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం: 312.0450 టీఎంసీలు. ప్రస్తుత నీటి నిల్వ: 309.0570 టీఎంసీలు.

## శీనన్న చొరవతో మున్నేరు నిర్వాసితులందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు

**ప్రతిపక్షాలు వరదల పై బురద రాజకీయాలను మానుకోవాలి**

**హైడ్రా పెట్టిందే కబ్జాదారుల ఆటకట్టించడానికి...**

**మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**

**నాయుడుపేట, జలగంనగర్ వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ**

**ఖమ్మం, పెన్ పవర్ సెప్టెంబర్ 10:** మంత్రి పొంగులేటి శీనన్న చొరవతో ఖమ్మం మున్నేరు నిర్వాసితులందరికీ ఇళ్ల స్థలం లేదా డబుల్ బెడ్ రూం ఇళ్లు వస్తాయని, వరదలపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న బురద రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను ప్రవేశపెట్టిందే కబ్జాదారుల ఆటకట్టించడానికి అని తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట, జలగం నగర్ లోని వరద బాధితులకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తో కలిసి నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అడ్డగోలు అనుమతులు ఇవ్వడం ద్వారానే అనేక మంది పేదలు ఈనాడు వరద బాధితులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలు ప్రత్యక్షంగా వచ్చి పేదల బాధలను చూసి చేతనైనా సాయం చేయాలని హితవు పలికారు. అంతే తప్ప వరదలను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయొద్దని సూచించారు.

## ఈనెల 11న ఖమ్మం రానున్న కేంద్ర బృందం

**హైదరాబాద్, పెన్ పవర్ సెప్టెంబర్ 10:** రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలతో కలిగిన నష్టంపై అంచనా వేసేందుకు కేంద్ర బృందం వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించనుంది.
నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ సలహాదారు, కేంద్ర హోంశాఖ జాయింట్ సెక్రటరీ కల్నల్ కీర్తిప్రతాప్ సింగ్ నేతృత్వంలో ఆరుగురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం రానుంది. కల్నల్ కేపీ సింగ్తో పాటుగా బృందంలో ఆర్థిక శాఖ,వ్యవసాయ శాఖ, రోడ్లు, రహదారుల శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ విభాగాలకు చెందిన అధికారులు వస్తున్నారు. ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలు సహా వరద కారణంగా ప్రభావితమైన ప్రాంతాల్లో పర్యటిస్తారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితులు, అధికారులతో చర్చిస్తారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో 4 రోజుల క్రితం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్సింగ్ చౌహాన్ పర్యటన జరిగింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖమ్మం పర్యటనలో తెలుసుకున్న అంశాలను,బాధితుల ఆవేదన, క్షేత్రస్థాయి పరిస్థితులను ఫోన్లో కల్నల్ కీర్తిప్రతాప్ సింగ్ కు వివరించారు. కేంద్ర ప్రభుత్వం సూచనతో రాష్ట్రంలో అకాల వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందం వస్తోంది.

## ఖమ్మం నగరంలో కూల్చివేతలు

**ఖమ్మం, పెన్ పవర్ సెప్టెంబర్ 10:** ఖమ్మం నగరంలోని నాగార్జున ఫంక్షన్ హాల్ వద్ద అక్రమ కట్టడాలను కార్పొరేషన్ సిబ్బంది తొలగించారు. ఆదివారం కురిసిన భారీ వర్షాలకు కాలువ వెడల్పు తక్కువగా ఉండడం కారణంగా కాలువను కబ్జా చేసి కట్టిన కట్టడాలను తొలగించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. వర్షం పడిన రెండుసార్లు కవిరాజ్ నగర్ లోని ఇళ్లలోకి నీళ్లు రావడంతో మహిళలు అందోళనకు దిగారు. మహిళలు రోడ్డు ఎక్కడంతో స్పందించిన అధికార యంత్రాంగం స్పందించి అక్రమ కట్టడాలను కూల్చివేయాలని ఆదేశాలు జారి చేసింది. ఇద్దరు కార్పొరేటర్ల సమక్షంలో కాలువను కార్పొరేషన్ సిబ్బంది వెడల్పు చేసారు. అక్రమ కట్టడాలు నిర్మించిన ప్రదేశాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, నగరం మేయర్ పునుకొల్లు నీరజ సోమవారం పరిశీలించారు. వెంటనే స్పందించిన మంత్రులకు డివిజన్ మహిళలు ధన్యవాదాలు తెలిపారు. అక్రమ కట్టడాల తొలగింపులో ఐస్ ఫ్యాక్టరీ గ్యాస్ లీక్ కావడంతో అక్కడికి అగ్నిమాపక సిబ్బంది చేరుకున్నారు.

## ఐఏఎఫ్ వింగ్ కమాండర్‌పై అత్యాచారం ఆరోపణలు.. కేసు పెట్టిన ఫ్లయింగ్ ఆఫీసర్

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత వైమానికి దళానికి (ఐఏఎఫ్) చెందిన సీనియర్ వింగ్ కమాండర్ తనపై అత్యాచారానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ ఓ మహిళా ఫ్లయింగ్ ఆఫీసర్ కేసు పెట్టారు. ఈ ఫిర్యాదు మేరకు జమ్మూ కశ్మీర్‌లోని బుద్గామ్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. అధికారులు ఇద్దరూ శ్రీనగర్‌లో విధుల్లో ఉన్నారు. ఈ కేసు విచారణలో పోలీసులకు సహకరిస్తున్నట్టు ఐఏఎఫ్ తెలిపింది. "ఈ కేసు గురించి మాకు తెలుసు. ఈ కేసు విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ అధికారులు శ్రీనగర్‌లోని భారత వైమానిక దళాన్ని సంప్రదించారు. స్థానిక అధికారులకు పూర్తిగా సహకరిస్తున్నాం" అని ఐఏఎఫ్ అధికారులు వెల్లడించారు. కాగా గత రెండేళ్లుగా నిందిత వింగ్ కమాండర్ తనను లైంగిక వేధింపులు, లైంగిక దాడి, మానసిక హింసకు గురిచేశాడని ఫ్లయింగ్ ఆఫీసర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. "డిసెంబర్ 31, 2023న ఆఫీసర్స్ మెస్‌లో న్యూ ఇయర్ పార్టీ జరిగింది. ఈ పార్టీలో నాకు బహుమతి వచ్చిందా అని వింగ్ కమాండర్ అడిగారు. రాలేదని నేను చెప్పాను. బహుమతి నా గదిలో ఉందంటూ ఆయన నన్ను రూమ్‌కు తీసుకెళ్లారు. మీ కుటుంబం ఎక్కడ ఉందని అడిగితే వేరే చోట ఉన్నారని చెప్పారు. ఓరల్ సెక్స్ చేయాలంటూ నన్ను బలవంతం చేసి వేధించారు. ఇలాంటి పనులు వద్దని పదే పదే ప్రాధేయపడ్డాను. అన్ని విధాలుగా ప్రతిఘటించడానికి ప్రయత్నించాను. చివరకు అతడిని తోసివేసి అక్కడి నుంచి పారిపోయాను" అని ఫ్లయింగ్ ఆఫీసర్ ఫిర్యాదులో పేర్కొన్నారు.

# ఇక సెల్లార్ నిర్మాణాలకు చెల్లు..


**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ హైదరాబాద్, సెప్టెంబర్ 10:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను ఇప్పటికే హైడ్రా అధికారులు కూల్చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసి చేపట్టిన నిర్మాలు కూల్చేస్తున్నారు. ఇక నగరంలో చేపట్టే నిర్మాణాల విషయంలోనూ కీలక నిర్ణయం తీసుకునే దిశగా పురపాలక శాఖ కసరత్తు చేస్తోంది. అందులో భాగంగా.. నగరంలో సెల్లార్ల నిర్మాణానికి స్వస్తి పలకాలని భావిస్తున్నారు. బహుళ అంతస్తుల్లో వెహికల్ పార్కింగ్ కోసం ఈ సెల్లార్ల నిర్మాణాలను చేపడుతున్నారు.అయితే ఈ సెల్లార్లపై నగరవాసులపై ఫిర్యాదులు వస్తున్నాయి. వర్షాకాలంలో సెల్లార్లలో వర్షపు నీరు చేరి ఇతరులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. మోటార్లతో నీటిని తోడి రోడ్లపైకి వదులుతున్నారు. ఈ సెల్లార్ల నిర్మాణాలకు చాలా లోతు తవ్వాల్సి వస్తుండటంతో అందులో నుంచి వచ్చే మట్టితో పాటు పక్క బిల్డింగ్‌ల వారికి సమస్యగా మారుతుంది. ఇక హైదరాబాద్ నగరం భూకంప ప్రభావిత ప్రాంతాల జోన్‌లో ఉన్నట్లు కొన్ని నివేదికలు బయటపడ్డాయి. పలు ప్రాంతాల్లో భూకంపాలకు ఆస్కారం ఉన్నట్లు




ప్రభుత్వం కూడా గతంలోనే గుర్తించింది. అటువంటి చోట్ల సెల్లార్ల నిర్మాణాలు చేపడితే ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో ఇక నుంచి నగరంలో చేపట్టే సెల్లార్లను అనుమతించచక కూడదని ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ అంశంపై మున్సిపల్ చట్టంలోని బిల్డింగ్ నిర్మాణ అనుమతుల నిబంధనలను సవరించనున్నట్లు తెలిసింది. అయితే బహూళ అంతస్తుల్లో పార్కింగుకు సెల్లార్ల స్థానంలో స్టిల్ట్‌లను చేపట్టాలని అధికారులు డిజైన్‌లో సవరణలు సూచిస్తున్నారు. సెల్లార్లు తవ్వకుండా భూమి నుంచే పార్కింగ్ కోసం నిర్మాణాలు చేపట్టడాన్ని స్టిల్ట్ అంటారు. ఈ స్టిల్ట్ స్టిల్ట్ నిర్మాణాలకు అనుమతి ఇవ్వాలని భావిస్తున్నారు. ఆ మేరకు నిర్మాణ ఎత్తులో యజమానులకు వెసులుబాటు కల్పించాలని డిసైడ్ అ?యయారు.అయితే ఈ స్టిల్ట్‌ల నిర్మాణాలకు కమర్షియల్ భవనాల నిర్మాణదారులు ఆసక్తి చూపటం లేదని తెలిసింది. కమర్షియల్ బిల్డింగుల్లో గ్రౌండ్ ఫ్లోర్‌కు భారీగా డిమాండ్ ఉంటుంది. ఆ స్థానంలో పార్కింగ్ సదుపాయం కల్పిస్తే నష్టపోతామన్న భావన వారిలో వ్యక్తమవుతోంది. అయినా ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా స్టిల్ట్ విధానాన్నే అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానున్నట్లు సమాచారం.

# ఉప ఎన్నికలల్లో పార్టీలు

**హైదరాబాద్, పెన్ పవర్ సెప్టెంబర్ 10:**
తెలంగాణలో పది స్థానాలకు ఉపఎన్నికలు వస్తాయని అందరూ సిద్ధం కావాలని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ భవన్ వేదికగా పిలుపునిచ్చారు. దీనికి కారణం పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ కార్యదర్శిని హైకోర్టు ఆదేశించడమే. నిర్ణయం తీసుకోకపోతే మళ్లీ సుమోటోగా కేసు విచారణ ప్రారంభిస్తామని హైకోర్టు హెచ్చరించింది. ఈ తీర్పు తర్వాత బీఆర్ఎస్‌లో ఉత్సాహం కనిపిస్తోంది. ఉపఎన్నికలకు రెడీ అయిపోవాలని అంటున్నారు. కానీ నిజంగా ఆ పార్టీ ఇప్పుడు ఉపఎన్నికలను ఎదుర్కొనే పరిస్థితుల్లో ఉందా అంటే బీఆర్ఎస్ నేతలు కూడా దిక్కులు చూడాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. భారత రాష్ట్ర సమితి క్యాడర్ ఇప్పుడు ఏ మాత్రం ఎన్నికల మూడ్ లో లేదు. చాలా మంది నేతలు పొలిటికల్ సర్వైవర్ కోసం ఇతర పార్టీల్లో చేరిపోతున్నారు. ఇప్పటికే సగం మంది క్యాడర్ పక్క చూపులు చూస్తున్నారని వారి లక్ష్యం స్థానిక ఎన్నికలేనని భావిస్తున్నారు. ఇలాంటి సమయంలో బీఆర్ఎస్ పార్టీ ఇటీవల పిలుపునిచ్చిన కొన్ని ఆందోళలను.. పార్టీ క్యాడర్ ఎవరూ పట్టించుకోలేదు. చివరికి కవిత అరెస్టు సమయంలో.. విడుదలైన సందర్భంలో చేయాలనుకున్న కార్యక్రమాలను కూడా అనుకున్న విధంగా చేయలేకపోయారు. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం.. కవిత అరెస్టు , పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక చోట్ల డిపాజిట్లు కోల్పోవడం వంటివి ఆ పార్టీ క్యాడర్ నైతిక స్తైర్యాన్ని గట్టి?గనే దెబ్బతీశాయి.పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారారు. వారిపై



అనర్హతా వేటు పడితే ఉపఎన్నికలు వస్తాయి. మరి ఈ పది సీట్లలో బీఆర్ఎస్ గట్టిగా పోటీ ఇచ్చే నియోజకవర్గాలు ఎన్ని ఉన్నాయంటే చెప్పడం కష్టం.బలమైన నేతల కొరత ఉంది. అధికారంలో లేకపోవడం పెద్ద మైనస్. కాంగ్రెస్ పార్టీకి అధికారం ప్లస్. పైగా బీజేపీ రేజ్ లో ఉంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత తామే ప్రతిపక్ష మని అంటున్నారు. ఇప్పుడు ఎలాంటి ఉపఎన్నికలు వచ్చినా బీజేపీ గట్టిగా పోరాడుతుంది. ప్రదాన పోటీ బీజేపీ, కాంగ్రెస్ పార్టీ మధ్యనే ఉండే అవకాశాలు ఉన్నాయి. ఈ విషయం బీఆర్ఎస్ వ్యూహకర్తలకు తెలియనిదేం కాదు. అయినా ఉపఎన్నికలకు రెడీ కావాలని క్యాడర్ కు పిలుపునిస్తున్నారు. అనర్హతా పిటిషన్లపై నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు స్పీకర్ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసింది. అనర్హతా పిటిషన్లన్నీ స్పీకర్ ముందు పెట్టాలని సూచించింది. నిజానికి స్పీకర్ కార్యదర్శికి ఈ వ్యవహారంలో నామ మాత్రమైన పాత్ర ఉంటుంది. పూర్తి అధికారం స్పీకర్ దే. ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం .. తన వద్దకు వచ్చిన అనర్హతా పిటిషన్లపై నిర్ణయం తీసుకునే అధికారం స్పీకర్ ఒక్కరికే ఉంది. ఫలానా సమయంలోపు పరిష్కరించాలన్న రూల్ చట్టంలో లేదు. శాసన అధికారాల్లోకి కోర్టులు కూడా చొరబడలేవని న్యాయనిపుణులు చెబుతున్నారు. అందుకే కోర్టు నేరుగా స్పీకర్ కు ఎలాంటి ఆదే?శాలు జారీ చేయలేదు. అంటే.. స్పీకర్ నిర్ణయం మేరకు ఉంటుంది. నాలుగు వారాల తర్వాత కోర్టు విచారణ జరిపినా స్పీకర్ ను ఆదేశించలేదని చెబుతున్నారు. అయితే కోర్టు ఎలాంటి ఆదేశాలు జారీ చేసినా.. అప్పీల్ పిటీషన్లు ఉండనే ఉంటాయి. అందుకే ఎమ్మెల్యేలపై అనర్హతా అనేది బీఆర్ఎస్ చేస్తున్నంత సులువుగా అయ్యేది కాదని.. కానీ కాంగ్రెస్ అనుకుంటే మాత్రం వచ్చేస్తాయని చెబుతున్నారు. ఉపఎన్నికలు రావాలని కాంగ్రెస్ అనుకుంటే.. అనర్హతా పిటిషన్లు ఆమోదించడం కన్నా.. వారితో రాజీనామాలు చేయిస్తుంది. అప్పుడు ఉపఎన్నికలు వస్తాయి. అలా కాకుండా అనర్హతా వేటు వేసే అవకాశాలు ఒక్క శాతం కూడా ఉండవని అంచనా వేస్తున్నారు. ఈ విషయం తెలుసు కాబట్టే బీఆర్ఎస్ పార్టీ మారకుండా ఉన్న తమ ఎమ్మెల్యేలకు మరింత భయం ఉండేలా ఉపఎన్నికల గురించి ప్రకటనలు చేస్తున్నారన్న అభిప్రాయం రాజకీయాల్లో వ్యక్తమవుతోంది. రాజకీయాల్లో పండిపోయిన కేసీఆర్ లాంటి నేతలకు.. ముఖ్యంగా ఉపఎన్నికల రాజకీయాల్లో మాస్టర్స్ చేసిన కేసీఆర్‌కు ఇప్పుడు పరిస్థితి అనుకూలంగా ఉందో తెలియదా అని బీఆర్ఎస్ క్యాడర్ కూడా సర్ది చెప్పుకుంటున్నారు.

# 60 ప్లస్ తో నిర్మాణాలు ఫోర్త్ సిటీలో ప్లానింగ్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ హైదరాబాద్ , సెప్టెంబర్ 10:** తెలంగాణ రాజధాని హైదరాబాద్. గడిచిన పదేళ్లుగా గణనీయమైన అభివృద్ధి సాధించింది. ఉమ్మడి రాష్ట్రంలోనే ప్రభుత్వాలు హైదరాబాద్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాయి. పెట్టుబడులను ఆకర్షించేందుకు అనేక అభివృద్ధి పనులు చేపట్టాయి. తెలంగాణ విభజన తర్వాత మరింత అభివృద్ధి చెందింది. తాజాగా కాంగ్రెస్ కూడా ఫ్యూచర్ సిటీగా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. విశ్వనగరంగా అభివృద్ధి చెందిన హైదరాబాద్.. ఇప్పుడు ఫ్యూచర్ సిటీ కాబోతోంది. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఆక్రమణలను తొలగించడంతోపాటు నగరాన్ని మరింత విస్తరించేందుకు చర్యలు చేపట్టారు. నలుదిశలా అభివృద్ధి జరిగేలా ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నారు. దీంతో హైదరాబాద్‌లో ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతున్నాయి. జిల్లాలో ఉపాధి లేనివారు హైదరాబాద్‌కు వచ్చి ఉపాధి పొందుతున్నారు. తెలంగాణతోపాటు, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, రాజస్తాన్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి కూడా కార్మికులు వచ్చి హైదరాబాద్‌లో పనులు చేస్తున్నారు. వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీంతో హైదరాబాద్‌లో నివాసాలకు డిమాండ్ పెరుగుతోంది. దీంతో నిర్మాణరంగం వేగంగా విస్తరిస్తోంది. సామాన్యుల నుంచి సంపన్నుల వరకు అందరినీ దృష్టిలో పెట్టుకుని బిల్డర్స్ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో హైదరాబాద్ ఇపుపడు ఆకాశ హర్మ్యాలకు నిలయంగా మారుతోంది. హైదరాబాద్‌లో అత్యంత లగ్జరీ నివాస ప్రాంతంగా మారుతున్న కోకాపేటలో హైరైజ్ అపార్టుమెంట్లు పెరుగుతున్నాయి. హైదరాబాద్‌లో అతి ఎత్తయిన అపార్టుమెంట్ గా నిర్మాణం అవుతోంది ఎస్ఏఎస్ క్రౌన్ కోకాపేట గోల్డెన్ మైల్ రోడ్‌లో నిర్మాణం అవుతున్న ఈ అపార్టుమెంట్ లగ్జరీకి మరో పేరుగా నిలుస్తోంది. నాలుగున్నర ఎకరాల్లో ఐదు టవర్లు నిర్మిస్తున్నారు. మొత్తం అరవై అంతస్తుల నిర్మాణం. ఐదు టవర్లు అరవై అంతస్తులు అయినప్పటికీ .. యూనిట్స్ చాలా తక్కువ. ఎందుకంటే ఇవి అత్యంత స్పేసియస్

అపార్టుమెంట్లు. కనీసం ఓ ఆపార్టుమెంట్ 6,565 స్క్వేర్ ఫీట్స్ ఉంటుంది. అంటే సాధారణ టూ బెడ్ రూం అపార్టుమెంట్లు వెయ్యి ఎస్ఎఫ్టీ అయితే.. ఏడు అపార్టుమెంట్లు కలిస్తే ఒకటన్నమాట. అతి పెద్దది 8,811 ఎస్ఎఫ్టీ ఉంటుంది. అంతర్జాతీయస్థాయి ఆర్కిటెక్చరల్ డిజైన్లతో ఎస్ఏఎస్ క్రౌన్ నిర్మాణం పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే అత్యధిక ఫ్లాట్లు బుక్ అయినట్లుగా తెలుస్తోంది. కోకాపేట వైపు నుంచి ఔటర్ రింగ్ రోడ్ వైపు వెళ్తుంటే.. ఈ అరవై అంతస్తుల నిర్మాణం కనిపిస్తుంది. 50 అంతస్తుల పైన నివాసం ఉంటే హైదరాబాద్ మొత్తం కనిపిస్తుంది. ఈ అపార్టుమెంట్ కాంప్లెక్స్ ప్రారంభించి బుకింగ్స్ ప్రారంభించినప్పుడు ఐదు నుంచి ఏడు కోట్ల వరకూ ఒక్కో ఫ్లాట్‌ను బుక్ చేసుకున్నారు. ఇప్పుడు అది ఎనిమిది నుంచి పది కోట్లకు చేరిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

పలు సూచనలు చేసిన రేవంత్

హైదరాబాద్ శివార్లలో గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధిని వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం సచివాలయంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గ్రీన్ ఫార్మా సిటీ ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) శ్రీనివాసరాజు, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శషాంక్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల పరిధిలో ముచ్చర్ల ప్రాంతంలో ఇప్పటికే ఎంపిక చేసిన పరిసరాల్లో గ్రీన్ ఫార్మా సిటీని అద్భుతంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చిన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని చెప్పారు. పర్యావరణ హితంగా కాలుష్య రహితంగా ఉండేలా గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది లేకుండా పరిశ్రమల అభివృద్ధి జరగాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. అక్కడ అభివృద్ధికి అవసరమైన రోడ్లు, తాగునీరు, విద్యుత్తు, డ్రైనేజీలు, తదితర మౌలిక సదుపాయాల నిర్మాణాలను వీలైనంత తొందరగా చేపట్టాలని సీఎం ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, వాటికి అనుగుణంగా మౌలిక సదుపాయాలు ఉండాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. పక్కాగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని

పనులు చేయాలని సూచించారు.

గ్రీన్ ఫార్మా సిటీలో పెట్టుబడులకు ఇప్పటికే పేరొందిన ఫార్మా కంపెనీలు ముందుకు వస్తున్నాయని, త్వరలోనే ఆ కంపెనీలతో సంప్రదింపులు జరుపుతామని సీఎం తెలిపారు. ఔషధాల తయారీ కంపెనీలు, బయోటెక్ ఠ లైఫ్ సైన్సెస్ కంపెనీలకు కొత్తగా నెలకొల్పే అత్యాధునిక గ్రీన్ ఫార్మా సిటీ సింగిల్ స్టాప్ గా ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయ పడ్డారు. యాంటీ బయాటిక్స్, ఫెర్మంటేషన్ ఉత్పత్తులు, సింథటిక్ డ్రగ్స్, రసాయనాలు, విటమిన్లు, వ్యాక్సిన్లు, డ్రగ్ ఫార్ములేషన్స్, న్యూట్రాస్యూటికల్స్, హెర్బల్ ఔషధ ఉత్పత్తులు, ప్రత్యేక రసాయనాలు, కాస్మోటిక్స్ తదితర సంబంధిత ఉత్పత్తులన్నింటికీ ఫార్మా సిటీలో ప్రాధాన్యముంటుందని చెప్పారు. వీటితో పాటు పరిశోధన, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తామని అన్నారు. పరిశోధన, శిక్షణ, నైపుణ్యాలకు అవసరమైన ప్రత్యేక విశ్వ విద్యాలయం ఉంటుందని అన్నారు. హెల్త్ కేర్, ఫార్మా రంగంలో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా అందులో కోర్సులు నిర్వహించాలని సూచించారు

# ఇళ్లకు 17,500..
# పంటలకు 10 వేలు.. సర్కార్ వారి సాయం

**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ హైదరాబాద్, సెప్టెంబర్ 10:** తెలంగాణలో పది రోజులుగా వర్షాలు దంచి కొడుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్గొండ, వరంగల్ జిల్లాల్లో వర్షాల ప్రభావం ఎక్కువగా ఉంది. ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో తీవ్ర నష్టం జరిగింది. లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. రోడ్లు, రైలు మార్గాలు, వంతెనలు కొట్టుకుపోయాయి. పెద్ద ఎత్తున పంటలు కొట్టుకుపోయాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవలే వరద ప్రభావిత జిల్లాల్లో పర్యటించారు. వరద బాధితుల కష్టాలను ఆయన డైరెక్టుగా చూశారు. దాంతో ప్రజలకు ఆర్థిక సాయం చెయ్యాల్సిన అవసరాన్ని గుర్తించారు. ఈ క్రమంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. సీఎం పర్యటనకు ముందు ప్రభుత్వం వరద బాదిత కుటుంబాలకు రూ.10 వేల చొప్పున ఆర్థికసాయం చేస్తామని ప్రకటించింది. దీనిపై ప్రజల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. వరదలతో సర్వం కోల్పోతే రూ.10వేలు మాత్రమే ఇస్తామంటారా అని బాధితులు వరద బాధిత ప్రాంతాలకు వెళ్లిన సీఎంను ప్రశ్నించారు. వారి ఆవేదనలో అర్థముంది. ఈసారి వచ్చిన వర్షాలు, వరదలూ చాలా తీవ్రంగా ఉన్నాయి. అందువల్ల ఉత్తర తెలంగాణలో చాలా జిల్లాల ప్రజలు ఆర్థికంగా నష్టపోయారు. వారిని ఉద్దేశించి ప్రభుత్వం తాజాగా తన నిర్ణయాన్ని మార్చుకుంది. ఈ క్రమంలో వరదల్లో సర్వం కోల్పోయిన ప్రతి ఇంటికీ ప్రభుత్వం రూ.17,500 ఇవ్వనున్నట్లు తెలిసింది. నిజానికి ఇది కూడా సరిపోదు. కానీ ప్రభుత్వం దగ్గర భారీగా డబ్బు లేదు. ఆల్రెడీ పథకాల అమలుకే చాలా ఖర్చు చేసింది. రుణమాఫీ కోసం వేల కోట్లు అయ్యాయి. రైతు భరోసాకు డబ్బులు కావాలి. ఈ క్రమంలోనే వరద బాధితులకు రూ.17,500 చొప్పున ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. రూ.17,500 లెక్కేంటి అనే డౌట్ రావచ్చు. దీనికి ప్రత్యేక లెక్క ఉంది. ఇంటి రిపేర్ల కోసం రూ.6,500, బట్టల కోసం రూ.2,500, వస్తువుల కోసం రూ.2,500, కూలీ కింద రూ.6 వేలు కలిపి మొత్తం రూ.17,500 ఇవ్వనున్నట్లు తెలిసింది. ఐతే.. ఇంటి రిపేర్లకు రూ.6,500 ఏమాత్రం చాలదని ప్రభుత్వానికీ తెలుసు. ఐతే.. కేంద్రం నుంచి వరద సాయం రావాల్సి ఉంది. ఢిల్లీకి పంపిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం పరిశీలించి.. ఎంత సాయం చెయ్యాలో నిర్ణయిస్తుంది. ఆ సాయం డబ్బును బట్టీ.. వీలైతే వరద బాధితులకు మరింత సాయం చేసే అవకాశం ఉంది. ఉంటే.. వర్షాలు, వరదలతో దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ.10 వేల చొప్పున ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే వేల రూపాయలు పెట్టుబడి పెట్టామని రూ.10 వేలు దేనికీ చాలవని రైతులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై ప్రతిపక్షలు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. బీఆర్ఎస్ ఎకరాకి రూ.30వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. ఎంత పంట నష్టపోయారో రిపోర్టులు వచ్చాక, చూసి.. దానిని బట్టీ సర్కార్.. పరిహారంపై మరోసారి ప్రకటన చేసే అవకాశం ఉంటుంది. ఉంటే.. వర్షాలు ఇంకా తెలంగాణ వదలడం లేదు. ఈ వారమంతా వానలు పడతాయని భారత వాతావరణ శాఖ చెప్పింది. బంగాళాఖాతంలో వాయుగుండం ఈ ఉదయం తీరం దాటినా ద్రోణి మరో 4 రోజులు కొనసాగనుంది. దీని ప్రభావంతో వర్షాలు కొనసాగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలిపింది.

# భవనం పైనుంచి దూకి వివాహిత ఆత్మహత్య



**సికింద్రాబాద్ పెన్‌పవర్ సెప్టెంబర్ 10:** బేగంపేట లోని కోరల్ అపార్ట్ మెంట్ నుంచి దూకి వివాహిత అత్మహత్య చేసుకుంది. మృతురాలు గత కోన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. భర్త హరిత్ ప్రభు బ్యాంకు మెనెజన్ గా పనిచేస్తున్నాడు. దంపతులు కొద్ది రోజుల క్రితం చెనై నుంచి నగరనికి వచ్చారు. అత్త చనిపోవడంతో డిప్రెషన్ లో ఉన్న భార్యకు ప్రైవెట్ ఆసుపత్రి లో చికిత్స ఇప్పిస్తున్నారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో బిల్డింగ్ మీద నుంచి దూకి అత్మహత్య చేసుకుంది. ..


# తుమ్మలకుంట కబ్జాపై లోకాయుక్త విచారణ

**మహేశ్వరం, పెన్‌పవర్ సెప్టెంబర్ 10:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న తుమ్మలకుంట కబ్జాకు గురైందని, ఎఫ్టిఎల్ బఫర్ జోన్ సర్వే చేయడానికి వచ్చిన లోకాయుక్త ఇరిగేషన్ రెవెన్యూ అధికారుల ముందు రైతులు స్థానిక నేతలు ఆందోళనకు దిగారు. చెరువు ఎక్కడుందో గుర్తించాలని అధికారులతో నేతలు రైతులు వాగ్వాదానికి దిగారు....

# రెవెన్యూలో ఏసీబీ కేసులు అధికం ఒక్క ఏడాదిలో 145 క్రిమినల్ కేసులు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ హైదరాబాద్, సెప్టెంబర్ 10:** తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అవినీతిపై గట్టిగా పోరాటం చేసింది. ఈ ఏడాది 145 క్రిమినల్ కేసులు నమోదు చేసింది. గత ఐదేళ్లలో అత్యధికంగా కేసులు నమోదు చేసినట్టు ఏసీబీ అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది అత్యధికంగా రెవెన్యూ శాఖ ఉద్యోగులపై 31 కేసులు నమోదు అయ్యాయి. ఆ తర్వాత హోం శాఖ (పోలీసులు) ఇతర ఉద్యోగులపై 21 కేసులు నమోదు అవ్వగా.. మున్సిపల్ శాఖ ఉద్యోగులపై 18 కేసులు నమోదయ్యాయి.లంచాలు డిమాండ్ చేసిన అధికారులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న కేసులు 94 ఉన్నాయి. మిగతా కేసుల్లో అక్రమాస్తులు, ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు ఉన్నాయి. ఈ ఏడాది నమోదైన 145 కేసుల్లో.. 85 మంది ప్రభుత్వ ఉద్యోగులు సహా 109 మందిని ఏసీబీ అరెస్ట్ చేసింది. 2023లో 99 మందిని అరెస్టు చేశారు. 86 మందికి సంబంధించిన 72 కేసుల్లో.. ప్రభుత్వం ప్రాసిక్యూషన్ అనుమతిని పొందింది.ఈ ఏడాది హెచ్‌ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ అక్రమాస్తుల కేసులో అరెస్ట్ అయ్యారు. బాలకృష్ణ కేసుకు సంబంధించి చార్జిషీట్‌ను రూపొందిస్తున్నట్లు సీవీ ఆనంద్ వివరించారు. అక్రమ మార్గాల్లో సంపాదించిన 200కు పైగా ఆస్తులను గుర్తించారు. అటు గొర్రెలకు సంబంధించిన కుంభకోణం వెలుగులోకి వచ్చి సంచలనంగా మారింది. పశుసంవర్ధక శాఖలో జరిగిన కుంభకోణంపై ఏసీబీ దూకుడుగా వ్యవహరించింది.గొర్రెల కుంభకోణంలో దుబాయ్‌లో ఉన్నట్లు అనుమానిస్తున్న నిందితుల కోసం రెడ్ కార్నర్ నోటీసును కోరాలని ఏసీబీ యోచిస్తోంది. రెడ్ కార్నర్ నోటీసు కోరే ముందు ఛార్జిషీట్ దాఖలు చేయాలని ఏసీబీ పూర్వపు డీజీ సీవీ ఆనంద్ వివరించారు. ఈ ఏడాది 10 కేసుల్లో లంచం తీసుకున్న నిందితులను ఏసీబీ ప్రత్యేక కోర్టు దోషులుగా నిర్ధారించిందని వెల్లడించారు.తెలంగాణ ఏసీబీ దూకుడు మీద ఉన్న సమయంలో.. ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏసీబీ డీజీగా ఉన్న సీవీ ఆనంద్‌ను బదిలీ చేసింది. హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా నియమించింది. ఆయన స్థానంలో సీనియర్ ఐపీఎస్ అధికారి విజయ్‌కుమార్‌ను నియమించింది. ఆదివారం విజయ్ కుమార్ ఏసీబీ డీజీగా సీవీ ఆనంద్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. కీలక కేసుల్లో పురోగతి ఉన్న సమయంలో సీవీ ఆనంద్‌ను మార్చడం తెలంగాణలో చర్చనీయాంశంగా మారింది.

## ఎల్లమ్మ ఆలయంలో చోరీ



**మేడ్చల్ పెన్‌పవర్ సెప్టెంబర్ 10:** శామీర్పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ముడిచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలోని ఎల్లమ్మ గుడిలో అర్ధరాత్రి చోరీ జరిగింది. సుమారు 1,50,000 విలువగల బంగారం వెండి ఆభరణాలు చోరీ గురయ్యా అని ఆలయ నిర్వాహకులు తెలిపారు. అమ్మవారి ముక్కుపుడక, శతగోపం, పళ్లెం, కిరటాలు తదితర వస్తువులు చోరీ జరిగాయి. ఆలయానికి ఉన్న రెండు ప్రధాన ద్వారాలు తాళాలు విరగ్గొట్టి దుండగులు చోరీకి పాల్పడ్డారు

# రామోజీ ఫిలింసిటీకి ఎప్పుడు...

**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ హైదరాబాద్, సెప్టెంబర్ 10:** తెలంగాణ ఉద్యమ సమయంలో రామోజీ ఫిలిం సిటీని 1000 నాగళ్ళతో దున్నుతానని కేసీఆర్ శపథం చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విషయాన్ని మర్చిపోయారు. పైగా మార్గదర్శి కేసులో జగన్ ఉరిమి వస్తుంటే.. రామోజీరావును జైలుకు వెళ్లకుండా కేసీఆర్ కాపాడారు..ఎన్ కన్వెన్షన్ సెంటర్ విషయంలోనూ నాగార్జున పై కేసీఆర్ ఇదే స్థాయిలో ఉదారత చూపారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైదరాబాదులో ఆక్రమణలను పడగొడుతోంది. చెరువులు, బఫర్ జోన్లలో నిర్మించిన నిర్మాణాలను కూల్చేస్తోంది.తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ మహానగరంలో హైడ్రా పేరుతో రాష్ట్ర ప్రభుత్వం సృష్టిస్తున్న సంచలనం అంతా ఇంతా కాదు. ఇప్పటికే పాలు చెరువులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను పడగొట్టింది. నిర్మాణంలో ఉన్న కట్టడాలను నేల కూల్చింది. భవిష్యత్తులోనూ చెరువులను, కుంటలు, నాలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తోంది. సాక్షాత్తు దీనిని ముఖ్యమంత్రి స్వయంగా పర్యవేక్షిస్తున్న నేపథ్యంలో హైడ్రా దూకుడును అడ్డుకునేవారు కనిపించడం లేదు. పైగా దీనిని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సరికొత్త విజ్ఞప్తులు హైడ్రా ముందుకు వస్తున్నాయి. హైదరాబాద్ నగర పరిధిలోని కబ్జాకు గురైన చెరువులు, నాయకులు నిబంధనలను అతిక్రమించి చేపట్టిన నిర్మాణాల వివరాలను హైడ్రా దృష్టికి పలువురు తీసుకొస్తున్నారు. ఇందులో ఎక్కువగా బడా బాబులకు చెందిన నిర్మాణాలే ఉన్నాయి. అయితే వాటిపై హైడ్రా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నదేది ఆసక్తికరంగా మారింది. ఇదే సమయంలో హైదరాబాద్ నగరానికి మణిహారంగా మారిన రామోజీ ఫిలిం సిటీపై తెరపైకి సరికొత్త ఆరోపణలు వస్తున్నాయి.రామోజీ ఫిలిం సిటీపై ఆరోపణలు కొత్త కాదు. అసైన్డ్ భూములు ఆక్రమించి ఫిలిం సిటీని నిర్మించారని అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. ఆ తర్వాత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో కొంతమంది పేదలకు ఆ భూములను పంపిణీ కూడా చేశారు. వీటిపై అప్పట్లో శంకర్రావు, గోనె ప్రకాష్ రావు వంటి వారు కోర్టులను ఆశ్రయించారు. రామోజీ ఫిలిం సిటీ విస్తరించిన ప్రాంతంలో చెరువులు ఉన్నాయట. రామోజీరావు నివసించిన భవనం పక్కనే అతిపెద్ద నాలా ఉందట. దానిని ఆక్రమించి భారీ నిర్మాణం చేపట్టారట. ఈ విషయాన్ని ఓ యూట్యూబ్ ఛానల్ నిర్వహించిన ముఖాముఖిలో ఓ సామాజికవేత్త బయటపెట్టారు. తెలంగాణ హైడ్రాకు చిత్తశుద్ధి ఉంటే ఆ నిర్మాణాలను కూడా పడగొట్టాలని ఆయన డిమాండ్ చేశారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతమైన వ్యాప్తిలో ఉంది. ఈ వీడియో ప్రసారమవుతుండగానే రామోజీ ఫిలిం సిటీ లో ఉన్న చెరువులను చూపిస్తుండడం విశేషం. మరి దీనిపై తెలంగాణ హైడ్రా ఎటువంటి చర్యలు తీసుకుంటుందో చూడాల్సి ఉంది. మరోవైపు తెలంగాణ హైడ్రా చేస్తున్న పనులను ఈనాడు అభినందిస్తోంది. హైదరాబాద్ నగరాన్ని ఆక్రమణలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దాలని కోరుతోంది. మరి ఇదే స్ఫూర్తిని తన ఫిలిం సిటీ లోని చెరువులను పరిరక్షించేందుకు ప్రయోగించాలని కోరుతుందా? హైడ్రా తీసుకునే నిర్ణయం పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది..

# వణికిస్తున్న వైరల్ ఫీవర్స్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ అదిలాబాద్, సెప్టెంబర్ 10:**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అంతటా వైరల్ ఫీవర్స్ జనాన్ని వణికిస్తున్నాయి. అసలు ఇవి ఏ తరహా జ్వరాలో అంతుబట్టక సీనియర్ డాక్టర్లు కూడా ఆందోళన చెందుతున్నారు.జ్వరం వచ్చిన వారికి చికెన్ గున్యా, డెంగ్యూ లక్షణాలు కూడా ఉంటున్నాయి.పరీక్షల్లో నెగెటివ్ వస్తుండ డంతో అయోమయానికి గురవతున్నారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అంతటా వైరల్ ఫీవర్స్ జనాన్ని వణికిస్తున్నాయి. అసలు ఇవి ఏ తరహా జ్వరాలో అంతుబట్టక సీనియర్ డాక్టర్లు కూడా ఆందోళన చెందుతున్నారు. జ్వరం వచ్చిన వారికి చికెన్ గున్యా తో పాటు డెంగ్యూ లక్షణాలు కూడా ఉంటున్నాయి.అయితే బ్లడ్ టెస్టుల్లో నెగెటివ్ వస్తుండ డంతో జ్వరాలొచ్చినవారు అయోమయానికి గురవు తున్నారు.ఆసుపత్రుల్లో వైరల్ ఫివర్ కు వాడే మందులే ఇస్తున్నారు. ఈ మందులకు జ్వరాలు తగ్గకపోవడం, తగ్గినా కీళ్ల నొప్పుల వంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండడంతో రోగులు అవస్థలు పడుతున్నారు. జ్వరం వచ్చిన వారిలో కీళ్లు, ఒళ్ళు నొప్పుల లాంటి చికెన్ గున్యాలక్షణాలు, ప్లేట్లెట్స్ తగ్గిపోవడం, దురద, దద్దుర్లు, వాపులు లాంటివి డెంగ్యూ లక్షణాలు ఒకేసారి కనిపిస్తున్నాయి.బీపీ డౌన్ కావడం, కళ్ళు తిప్పడం వంటి లక్షణాలు కూడా ఉంటున్నాయి. ఈ జ్వరం సోకినవారు కీళ్లు, ఒళ్ళు నొప్పులతో ఆసుపత్రులకు వస్తున్నారు. వీరిలో చాలామంది సొంతంగా నడవలే కపోవడంతో కుటుంబ సభ్యులు ఎత్తుకొని తీసుకొస్తు న్నారు.రోగులను పరిశీలిస్తే డెంగ్యూ, చికెన్ గున్యా లక్షణాలు కనిపిస్తుండగా.. రక్త పరీక్షల్లో మాత్రం వైరల్ ఫీవర్ లక్షణాలు మాత్రమే వెల్లడవుతున్నాయి. ఉమ్మడి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వేల మందికి రక్త పరీక్షలు చేస్తే కేవలం వందల మందికి మాత్రమే డెంగ్యూ నిర్ధారణ అయ్యింది.వైరల్ ఫీవర్స్‌తో ప్రభుత్వ, ప్రైవేటు, ఆసుపత్రు ల్లో ట్రీట్మెంట్ తీసుకుంటున్న వారు వారం రోజులైనా పూర్తిగా కోలుకోవడం లేదు. కోలుకు న్న తర్వాత కూడా 20 రోజుల నుంచి నెల



వరకు కీళ్లు, ఒళ్ళు నొప్పులు, నీరసం, బీపీ, కళ్ళు తిప్పడం వంటి సమస్యలతో బాధపడుతున్నారు.నొప్పులు తగ్గడానికి డాక్టర్లు పెయిన్ కిల్లర్స్‌తో పాటు తక్కువ లక్షణాలున్న వారికి అందుబాటులో ఉన్న వైద్యం చేస్తున్నారు. నెగెటివ్ రిపోర్టులతో తీవ్రమైన జ్వరాలతో బాధపడుతున్న వారిలో చికెన్ గున్యా, డెంగ్యూ లక్ష ణాలు భౌతికంగా కనిపిస్తున్నా.. ఎలీసా టెస్ట్ లో నెగెటివ్వస్తోంది.ప్రస్తుతం తీవ్రమైన జ్వరాలకు కారణం చికెన్ గున్యా వైరస్ లాంటి మరో వైరస్ కారణం కావచ్చు. తీవ్ర జ్వరంతో బాధపడే వారికి తక్కువ మోతాదులో స్టెరాయిడ్స్ ఇవ్వాల్సివస్తోంది. జ్వరాలు తగ్గినా నొప్పులు మరో 20 రోజుల వరకు ఉంటున్నాయి. ఈ జ్వరాలొచ్చిన వారు యాంటీబయోటిక్స్ ఎక్కువగా వాడకుండా పారాసిటమాల్ వాడాలి. ఫ్రూట్ జ్యూస్, ఓ ఆర్ ఎస్ తో పాటు లిక్విడఫుడ్ తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.తీవ్ర జ్వరంతో ఉన్నవారికి తగిన మోతాదులో స్టెరాయిడ్స్ ఇవ్వాల్సివస్తోందని అంటు న్నారు. ఉమ్మడి జిల్లా లోని ఆయా మండలంలో, ముఖ్యం గా ఏజెన్సీ ఉట్నూర్ లో వారం రోజులుగా జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఒక్కో ఇంట్లో ఇద్దరు ముగ్గురు జ్వరం, కీళ్లు, ఒళ్ళు నొప్పులతో బాధపడు తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఇటీవల మెడికల్ క్యాంపులు పెట్టారు. మూడు రోజులుగా డాక్టర్లు చికిత్స చేస్తుంటే ఇప్పుడిప్పుడే కొంతమంది కోలుకుంటున్నారు.ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా జ్వరాల బాధితులు పెరిగిపోతున్నారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో డెంగ్యూ, విష జ్వరాల కేసుల వివరాలు నమోదు చేస్తుండగా, ప్రైవేట్ హాస్పిటళ్లలో మాత్రం వీటి లెక్కలు చూపడం లేదు. జిల్లాలో రిమ్స్ మినహా డెంగ్యూ నిర్ధారణ పరీక్ష కేంద్రాలు ఎక్కడా లేవు. ప్రభుత్వ హాస్పిటల్స్కు వచ్చే రోగుల శాంపుల్స్ను రిమ్స్ లో నిర్ధారణ చేసి రిపోర్టు లు ఇస్తున్నారు.ఇవి అధికారికంగా వైద్యారోగ్యశాఖ రికార్డుల్లో నమోదవుతున్నాయి. కానీ ప్రైవేట్లో నమోదవుతున్న డెంగ్యూ కేసుల వివరాలు మాత్రం చెప్పడం లేదు. ఇప్పటివరకు జిల్లాలో నమోదైన మొత్తం డెంగ్యూ కేసులు ప్రభుత్వ దవాఖానాల్లోనివే. ప్రైవేట్ లో నిర్ధారణ అవుతున్న కేసులను మాత్రం బయటపెట్టకపోవడంతో వైద్యారోగ్య శాఖ ఆందోళన వ్యక్తం చేస్తోంది.ఆదిలాబాద్ జిల్లా, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో వందకు పైగా ప్రైవేట్ హాస్పిటల్స్ ఉన్నాయి. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో చాలా మంది జ్వరాలతో హాస్పిటల్స్‌కు పరుగులు తీస్తున్నారు. ఇదే అదునుగా భావించి టెస్టుల పేరుతో భారీగా దండుకుంటున్నారు. జ్వరం ఉంటే చాలు రెండు, మూడు రోజులు అడ్మిట్ చేసుకొని మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ టెస్టులు చేసేస్తు న్నారు. ప్లేట్లెట్స్ పడిపోయాయని, డెంగ్యూ ఉందంటూ భయపెట్టేస్తున్నారు. అడ్మిట్ చేసుకొని డిశ్చార్జ్ అయ్యే వరకు భారీగా బిల్లులు వేస్తున్నరని రోగులు ఆరోపిస్తున్నారు.ఎలిసా టెస్టు ద్వారా డెంగ్యూను నిర్ధారించాలి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ హాస్పిటల్స్ డెంగ్యూ పరీక్షలు చేస్తే చర్యలు తీసుకుంటాం. త్వరలో అన్ని హాస్పిటల్స్ తనిఖీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. అనవసరంగా రోగులకు వైద్య పరీక్షలు చేస్తూ అధిక బిల్లులు వేయడం మానుకోవాలి. డెంగ్యూ కేసుల వివరాలు ప్రైవేట్ హాస్పిటల్స్ ఎప్పటికప్పుడుపంపించాలని డిఎంహెచ్ఓ సూచిస్తున్నారు.

# చికాగోలో స్వామి వివేకానందుడి చరిత్రాత్మక ప్రసంగానికి 131 ఏళ్లు

## సర్వమత సమ్మేళనానికి తొలిసారిగా హాజరైన స్వామి వివేకానందు

**హైదరాబాద్ పెన్ పవర్:** 1893లో చికాగో వేదికగా జరిగిన సర్వమత సమ్మేళనానికి తొలిసారిగా హాజరైన స్వామి వివేకానందుడు.. ఒక్క మాటతోనే ప్రపంచాన్ని భారతవైపు తిప్పుకునేలా చేశారు. చికాగోలో సర్వమత సమ్మేళనం 1893, సెప్టెంబరు 11న ప్రారంభమైంది. ఈ మహాసభకు వివిధ దేశాలకు చెందిన వేలాది మంది ప్రతినిధులు హజరయ్యారు. వీరందరిలో కెల్లా భారత్ తరఫున పాల్గొన్న స్వామి వివేకానంద పిన్న వయస్కుడు. ఈ సమ్మేళనానికి హాజరైన వారంత తమ ప్రసంగ పాఠాలను ముందుగానే తయారు చేసుకున్నారు. అయితే స్వామిజీ దగ్గర అలాంటిదేమి లేదు. అందుకే తన ప్రసంగాన్ని చివరలో ఉంచమని సభాధ్యక్షుడికి విజ్ఞప్తి చేశారు. అయితే వివేకానందుడు దాదాపు రెండు నెల ముందే అమెరికా చేరుకున్నారు.స్వామిజీ చికాగో నగరానికి జూలైలోనే చేరుకొన్నారు. కానీ విశ్వమత సభలు సెప్టెంబరులో ప్రారంభమవుతాయని, ఆ సభల్లో పాల్గొనడానికి ధ్రువ ప్రత్రాలు తప్పనిసరి అని, అవి ఉన్నా వక్తలను అనుమతించే సమయం ఎప్పుడో దాటి పోయిందని తెలిసి బాధపడ్డారు. అక్కడి వాతావరణానికి తట్టుకోలేక ఇబ్బంది పడ్డారు. బోస్టన్ నగరంలో ఖర్చు తక్కువని ఎవరో చెప్పగా విని అక్కడకు రైలులో వెళ్లారు



. బోస్టన్ చేరుకున్న వివేకానందుడికి హార్వర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జేహెచ్ రైట్స్‌తో పరిచయం ఏర్పడింది. విశ్వమత సభలో పాల్గొనడానికి తనకు అనుమతి పత్రం కావాలని స్వామిజీ ఆ ప్రొఫెసర్‌ను అడిగితే... మిమ్మల్ని ధ్రువపత్రం అడగడమంటే "సూర్యుడికి ప్రకాశించే హక్కు ఎవరిచ్చారని అడగడమే" అని చెప్పి "ఈ వ్యక్తి మేధస్సు, పాండిత్యం మన దేశంలోని గొప్ప గొప్ప పండితులను అందరిని కలిపితే వచ్చే పాండిత్యం కన్నా చాలా గొప్పదని అందులో రాశారు.అమెరికా సోదర సోదరీ మణులారా.. అని స్వామీ వివేకానంద తన ప్రసంగాన్ని ప్రారంభించగానే దాదాపు మూడు నిమిషాల పాటు కరతాల ధ్వనులతో ప్రాంగణం దద్దరిల్లింది. వివేకానందుడి ప్రేమ పూర్వక పిలుపునకు సభికులు దాసోహం అన్నారు. భారతీయ ధర్మం అన్ని మతాలను గౌరవిస్తుందని, చిన్న చిన్న నదులు ప్రవహించి చివరికి సముద్రంలో చేరిన విధంగా అన్ని మతాల గమ్యం భగవంతుడిని చేరుకోవడమేని అన్నారు. దీని కోసం ఎవరూ మతం మార్చుకోవాల్సిన అవసరం లేదని, తమ మతం మాత్రమే గొప్పదని భావించే వారు బావిలో కప్పల లాంటి వారని వ్యాఖ్యానించారు. ఆ అద్భుత ప్రసంగం శ్రోతలను ఎంతగానో ఆకట్టుకుంది. దీంతో స్వామిజీ గొప్పదనమే కాదు, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు తెలిసి వచ్చింది. ఫోటోతో పాటు స్వామి వివేకానంద -ది సైక్లోనిక్ మాంక్ ఆఫ్ ఇండియా అని పోస్టర్స్ ముద్రించి చికాగో నగరంలో వేలాడదీశారు. ఇది జరిగి నేటికి 131ఏళ్లు పూర్తయింది.

### ఏ క్షణం కూలుతుందో...

# భయం..భయం..

**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ మెదక్, సెప్టెంబర్ 10:** గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం ముదిమాణిక్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరగతి గదుల్లోకి వర్షపు నీరు వచ్చి చేరింది. పురాతన భవనం కావడంతో పై కప్పు (స్లాబ్) బీటలు వారి వర్షపు నీరు క్లాస్ రూంలో నుండి బయటకు వస్తున్నాయి. దీంతో విద్యార్థులు తరగతి గదులు ఎక్కడ కూలిపోతాయోనని భయంభయంగా, ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని పాఠశాలకు వస్తున్నారు.అంతే కాకుండా విద్యార్థులు తరగతి గదుల తడి గోడలను తాకినప్పుడు విద్యుత్ షాక్ కు గురవుతున్నారు. ఈ కారణంగా ఉపాధ్యాయులు పాఠశాల భవనం బయట చెట్ల కింద పిల్లలను కూర్చోబెట్టి పాఠాలు చెప్పే పరిస్థితి ఏర్పడింది. గత సోమవారం వర్షం వలన రాష్ట్ర ప్రభుత్వం సెలవు ఇవ్వటంతో, మంగళవారం స్కూల్ కు తిరిగి వచ్చిన విద్యార్థులకు క్లాస్ రూమ్ లన్ని నీటి తో నిండి దర్శనమిచ్చాయి. ఇదే విషయాన్ని, హెడ్ మాస్టర్ విట్టల్ డీఈఓ వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్ళటంతో, ఆ స్కూల్ కి మరొక రోజు సెలవు ప్రకటించారు.ముదిమాణిక్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 145 మంది విద్యార్థులు ఉండగా 11 మంది ఉపాధ్యాయులతో సహా 13 మంది సిబ్బంది ఉన్నారు. కాగా 2024 లో పదవతరగతి బోర్డు పరీక్షలలో ఈ పాఠశాల 100 శాతం ఫలితాలను సాధించింది. అయినా పాఠశాల గదులన్నీ శిథిలావస్థకు చేరడంతో పాఠశాలలో చేరడానికి ఎక్కువ మంది విద్యార్థులు ముందుకు రావడం లేదు. ఈ పాఠశాల భవనం నిర్మించి 70 సంవత్సరాలు గడిచిపోవడంతో ఈ పరిస్థితి ఎదురైనట్లు గ్రామస్థులు వాపోతున్నారు.మొదట ఈ పాఠశాల భవనాన్ని 1952 లో నిర్మించారు. మిగతా ఐదు క్లాస్ రూమ్స్ ని కూడా 40 సంవత్సరాల క్రితమే నిర్మించారు. నూతన భవనం నిర్మించే వరకు పాఠశాలను ప్రత్యాన్మాయ ఏర్పాట్లు చేయాలనీ ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, విద్యార్థులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ పాఠశాల భవనం ఎప్పుడైనా కూలిపోయి తమ పిల్లల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని తల్లితండ్రులు భయాందోళన చెందుతున్నారు.వర్షాలు పడ్డ ప్రతిసారి విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పురాతన భవనం కావడంతో స్లాబ్ పెచ్చులూడి క్లాస్ రూంలో పడుతున్నాయి. అందుకే విద్యార్థులను ఆరుబయట కూర్చేబెట్టి పాఠాలు బోధిస్తున్నామని ఉపాధ్యాయులు చెబుతున్నారు.పుల్కల్ మండలం, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ కు చెందినది కావటంతో, హెడ్ మాస్టర్ విట్టల్ సింగూరు నుండి నీటిని విడుదల చేయటానికి వచ్చిన మంత్రిని కలిసి స్కూల్ పరిస్థితి ని తెలుపుతూ ఒక వినతి పత్రం ఇచ్చారు. కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం వైపు నుండి ఎటువంటి ప్రకటన రాలేదు, ప్రతి రోజు జిల్లాలో వర్షాలు రావటంతో, పిల్లను ఆరు బయట కూర్చొని చదువు చెప్పక పరిస్థితి ఇక్కడ ఉపాధ్యాయులది.

# న్యూయార్క్ 9/11 దాడులకు 23ఏళ్లు...!



**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా న్యూయార్క్ నగరంలో ఉన్న వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై అల్‌ఖైదా ఉగ్రవాదులు దాడులకు దిగారు. నాలుగు విమాన్లను హైజెక్ చేసి ట్విన్ టవర్స్‌ను కూల్చేశారు. 2001 సెప్టెంబరు 11వ తేదీన జరిగిన దాడులతో న్యూయార్క్ నగరం చిగురటాకులా వణికిపోయింది. సెప్టెంబర్ 11... ఈరోజును ప్రపంచమంతా గుర్తుచేసుకుంటుంది. ఎందుకంటే ఇదేరోజున అమెరికా వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై దాడి జరిగింది. దీంతో ప్రపంచ ప్రజలు ఉలిక్కిపడ్డారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై దాడి చేసిన ఉగ్రవాదులు మారణహోమం సృష్టించారు. ఈ దుర్ఘటన జరిగి 23ఏళ్లు గడిచినా.. నేటికి అమెరికన్లే కాదు... ప్రపంచ ప్రజలు కూడా ఈ దుర్ఘటనను మరిచిపోలేరు. అల్‌ఖైదా ఉగ్రమూక విమానదాడులు జరిపి దాదాపు మూడువేల మందిని పొట్టన పెట్టుకున్నారు.అమెరికా న్యూయార్క్ నగరంలో ఉన్న వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై అల్‌ఖైదా ఉగ్రవాదులు దాడులకు దిగారు. నాలుగు విమాన్లను హైజెక్ చేసి ట్విన్ టవర్స్‌ను కూల్చేశారు. 2001 సెప్టెంబరు 11వ తేదీన జరిగిన దాడులతో న్యూయార్క్ నగరం చిగురటాకులా వణికిపోయింది. ఉగ్రదాడితో వరల్డ్ ట్రేడ్ సెంటర్స్ ట్విన్ టవర్స్ నేలకూలాయి. ఈ దాడుల్లో సుమారు మూడువేల మంది చనిపోగా... మరో ఆరువేల మంది గాయాలపాలయ్యారు. 9/11దాడులతో మనదేశ వాణిజ్య రాజధాని ముంబై సహా అనేక దేశాల్లో పలు కీలక నగరాల్ని అమెరికా విదేశాంగ శాఖ అప్రమత్తం చేసింది. దేశవ్యాప్తంగా రైల్వేస్టేషన్లు, విమానాశ్రయాలు, అణుకేంద్రాల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.అమెరికా న్యూయార్క్ నగరంలో వరల్డ్ ట్రేడ్ సెంటర్ టవర్లపై ఉగ్రవాదులు జరిపిన దాడికి నేటితో 23ఏళ్లు పూర్తయ్యాయి. అందుకే సెప్టెంబర్ 11 అంటే చాలు అమెరికన్లు ఉలిక్కిపడుతుంటారు. అల్‌ఖైదా ఉగ్రవాదులు స?ష్టించిన ఈ భీకర విధ్వంసం నుంచి తేరుకోవడానికి అమెరికాకు చాలా ఏళ్లే పట్టింది. అనంతరం ఉగ్రమూకల ఏరివేత చర్యల్లో భాగంగా అమెరికా తమ బలగాల్ని ఆఫ్టాన్‌లో మోహరించి ..సరిగ్గా న్యూయార్క్ దాడులు జరిగిన పదేళ్లకు అల్‌ఖైదా అధినేత ఒసామా బిన్ లాడెన్‌ను తుదముట్టించింది.

# తీవ్రమవుతున్న వాడ్రా డిమాండ్

స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ వరంగల్, సెప్టెంబర్ 10: ప్రకృతి మీద మనం దాడి చేస్తే, మన మీద తిరిగి దాడి చేస్తుంది. ఈమధ్య వచ్చిన వరదలే అందుకు నిదర్శనం. ఇష్టారీతిన ఆక్రమణలు జరిగితే వరద నీరు ఎలా ముంచెత్తుతుందో మనకు దర్శనం ఇచ్చింది. అయితే, చెరువులు, నాలాల ఆక్రమణపై ఉక్కుపాదం మోపుతోంది హైడ్రా. ఖమ్మం, మహబూబాబాద్ వరదల తర్వాత తెలంగాణలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. హైడ్రా లాంటి సిస్టమ్ ప్రారంభించాలన్నారు. నాలాలు, చెరువుల ఆక్రమణలను కూల్చివేయాలని, ఎంత ఒత్తిడి వచ్చినా ప్రభుత్వం వెనక్కి తగ్గదన్నారు. మహబూబాబాద్‌లో సీఎం చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు వరంగల్‌లో వైబ్రేషన్స్ తీసుకొచ్చాయి. హైదారాబాద్‌లో హైడ్రా లాగా వరంగల్‌లో వాడ్రా వస్తుంది, ఆక్రమణలు కూల్చివేసి నగరాన్ని ముంపు నుంచి కాపాడుతుందని నగర ప్రజలు, మేధావులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.కాకతీయులు అంటేనే ప్రణాళికాబద్ధమైన గొలుసు కట్టు చెరువులకు ప్రసిద్ధి. వందల ఏళ్ల క్రితమే తాగు, సాగు నీటికి ఇబ్బంది కలుగకుండా ఉండేలా వేలాది చెరువులను క్రమ పద్ధతిలో ఒకదానికొకటి అనుసంధానిస్తూ వరద ఎక్కడా నిలువకుండా నిర్మాణం చేశారు. వరంగల్ నగర అభివృద్ధి జరుగుతున్న కొద్దీ చెరువులు కబ్జా చేసి నాలాలు నామరూపాలు లేకుండా చేశారు కొందరు. వందల ఎకరాలు భూములు ఆక్రమణకు గురయ్యాయి. కొందరు నేతలు కూడా తమ కోసమే వదిలేశారు అన్నట్టు చెరువులను చెరబట్టి, కుంటలనూ కబ్జా చేసి యథేచ్ఛగా భవన నిర్మాణాలు చేశారు. కానీ, గ్రేటర్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు చోద్యం చూస్తూ ఉండిపోయారు. మామూళ్ల మత్తో లేక అధికారానికి తలొగ్గో వారు చేసిన ఆ పాపమే, ఇప్పుడు మహా నగరానికి శాపంగా మారిందని నగర ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అక్రమ నిర్మాణదారుల వెన్నులో హైడ్రా వణుకు పుట్టిస్తోంది. జీహెచ్ఎంసీ పరిధిలో చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ స్థలాలను చెరబట్టిన ఆక్రమణదారులను గడగడలాడిస్తోంది. ఈ నేపథ్యంలో హైడ్రా తరహాలో వరంగల్‌లో వాడ్రా కావాలని జీడబ్ల్యూఎంసీ (గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్) ప్రజలు కోరుకుంటున్నారు. హైడ్రా చర్యలు మొదలైన నాటి నుంచి వరంగల్ మహా నగరంలో ఎక్కడ చూసినా ఇప్పుడు ఇదే చర్చ సాగుతోంది. సోషల్ మీడియాలోనూ అదే చర్చ నడుస్తోంది. హైడ్రా తరహాలో వరంగల్ నగరంలోనూ అక్రమార్కులు చెరబట్టిన చెరువులకు విముక్తి కల్పించాలని కోరుతున్నారు. ఏకంగా ఫోరం ఫర్ బెటర్ వరంగల్, చెరువుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మేధావులు చర్చ వేదికలు ఏర్పాటు చేసి వాడ్రా కావాలని కోరుతున్నారు.

హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు కబ్జా చేసి చేపట్టిన అక్రమ నిర్మాణాలపై హైదరాబాద్ డిజాస్టర్ స్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ (హైడ్రా) కొరడా ఝులిపించినట్టే వరంగల్‌లోనూ వాడ్రా (వరంగల్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) యాక్షన్ కావాలని అడుగుతున్నారు.ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు అనేక మంది హైడ్రా విషయంలో గుబులు చెందుతున్నారు. హైడ్రా బుల్డోజర్ల ధాటికి బహుళ అంతస్తులే నేల మట్టం అవుతున్నాయి. ఓరుగల్లులో అంతు లేని ఆక్రమణలు జరిగాయి. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 86 చెరువులు, కుంటల శిఖం భూములు ఆక్రమణదారుల చేతుల్లో ఉన్నాయి. బఫర్ జోన్, ఎఫ్టీఎల్ నిబంధనలను తుంగలో తొక్కి రాజకీయ అండ, అధికారుల సహకారంతో బరి తెగించారు. ఈ దురాగాతం వరంగల్ మహానగరంలో పదేళ్లకుపైగా యథేచ్ఛగా కొనసాగుతోంది. అయినప్పటికీ పాలకులు, అధికారుల్లో చలనం లేదు. దీంతో కబ్జాదారుల ఆక్రమణకు అంతులేకుండా పోతోంది. అందుకే హైడ్రా తరహాలో వాడ్రా కావాలని ప్రజలు కోరుతున్నారు.గ్రేటర్ వరంగల్ పరిధిలో గ్లోబల్ జియోగ్రాఫికల్ ఇషన్ సిస్టమ్ (జీఐఎస్)తో 2015 సంవత్సరంలో 20 చెరువులు, కుంటలను గుర్తించారు. వీటికి ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్టీఎల్), బఫర్ జోన్ సరిహద్దులను ఏర్పాటు చేయాలని బల్దియాకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో

కంటి తుడుపుగా బల్దియా అధికారులు, సిబ్బంది, చెరువులు, కుంటలను గుర్తించి బల్దియా వెబ్‌సైట్‌లో పొందు పరిచారు. వందల సంఖ్యలో చెరువులు, కుంటలు మాయమైనట్లు వెల్లడించారు. ఈ ఆక్రమణలను నిలువరించాల్సిన గ్రేటర్ వరంగల్, రెవెన్యూ, నీటి పారుదలశాఖ అధికారులు వాస్తవ సర్వే ఆధారంగా ఆక్రమణల నిగ్గు తేల్చి చెరువులు, కుంటలను వారే రక్షించాలి. కానీ, తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. నిబంధనలకు విరుద్దంగా బల్దియా అధికారులు ఇంటి నెంబర్లు, నల్లా కనెక్షన్లు ఇవ్వడంతో కబ్జాదారులకు వరంగా మారి కాసుల వర్షం కురుస్తోంది.

## బీసీ కులగణనపై ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు



హైదరాబాద్ పెన్ పవర్:: బీసీ కులగుణనపై తెలంగాణ హై కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మూడు నెలల్లో కులగణన ప్రాసెస్ కంప్లీట్ చేసి నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హై కోర్టు ఆదేశించింది. కాగా, రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టాలంటూ బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ హై కోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను ఇవాళ (సెప్టెంబర్ 10) చీఫ్ జస్టిస్ బెంచ్ విచారణ చేపట్టగా.. పిటిషనర్ తరఫున నాగుల అడ్వకేట్ శ్రీనివాస్ యాదవ్ వాదనలు వినిపించారు. అనంతరం మూడు నెలల్లో బీసీ కుల గణన చేసి.. నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ ఈ పిటిషపై విచారణను ముగించింది హైకోర్టు. కాగా, రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టేందుకు ప్రభుత్వం సైతం కసరత్తు చేస్తోంది. బీసీ కుల గణన తర్వాతే లోకల్ బాడీ ఎలక్షన్స్‌కు పోవాలని భావిస్తోన్న సర్కార్.. ఇందుకు

అనుగుణంగా ఇటీవల స్టేట్ బీసీ కమిషన్ నూతన చైర్మన్, సభ్యులను అపాయింట్ చేసింది. కుల గణన పూర్తి అయిన తర్వాతే స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోన్న తరుణంలో.. మూడు నెలల్లో క్యాస్ట్ సెన్సెస్ కంప్లీట్ చేయాలని హై కోర్టు ఆదేశించడం గమనార్హం.

## హైదరాబాదీలకు గుడ్ న్యూస్: వచ్చే వారం అంతా ఎండలే..వర్షాలు లేవు




**హైదరాబాద్ పెన్ పవర్:**గత కొద్ది రోజులుగా వర్షాలతో సతమతమవుతున్నా హైదరాబాద్ సిటీ వాసులకు స్వల్ప ఊరట.. కాలు బయట పెడదామంటే వర్షం..రాత్రి లేదు.. పగల్లేదు..ఆకాషానికి చిల్లు పడిందా అన్న ట్లు వర్షాలు..ఎక్కడ చూసిన నీళ్లే..కాలనీ చెరువులను తలపించాయి. ఇదీ నిన్నటి వరకు హైదరాబాద్ నగర పరిస్థితి.. అయితే నగరవాసులకు వాతావరణ శాఖ ఊరట కలిగించే న్యూస్ చెబుతోంది. రాబోయే వారం రోజుల్లో వర్షాలు తగ్గుముఖం పడతాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.తెలంగాణలో వివిధ జిల్లాల్లో మంగళవారం (సెప్టెంబర్ 10) నుంచి మరో రెండు రోజులు వర్షాలు ఉన్నప్పటికీ సెప్టెంబర్ 12 తర్వాత వర్షాలు ఉన్నట్లు హెచ్చరికలు లేవు. గత కొన్ని రోజులుగా హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తుండగా.. రాబోయే వారంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. హైదరాబాద్‌కు వాతావరణ శాఖ ఎలాంటి వర్షపాత హెచ్చరికలు జారీ చేయలేదు. మరోవైపు సోమవారం ( సెప్టెంబర్ 10) న తెలంగాణ వ్యాప్తంగా కురిసిన వర్షపాతం నమోదు వివరాలను వెల్లడించింది ఐఎండీ.. సోమవారం ములుగు జిల్లాలో అత్యధికంగా 51.3 మి.మీ వర్షపాతం నమోదు కాగా.. హైదరాబాద్‌లో అత్యధికంగా బండ్లగూడలో 1 మి.మీ వర్షపాతం నమోదైంది.

**ఈసారి రుతుపవనాలతో 42శాతం వర్షపాతం అధికం**

ప్రస్తుత నైరుతి రుతుపవనాల సమయంలో తెలంగాణలో సగటు వర్షపాతం 896.8 మిమీ నమోదైంది.. అయితే సాధారణ వర్షపాతం 631.5 మిమీతో పోలిస్తే 42 శాతం ఎక్కువ. హైదరాబాద్‌లో సాధారణ వర్షపాతం 508.8 మిల్లీమీటర్లకుగానూ 703.4 మిల్లీమీటర్లు నమోదైంది ఇది 38 శాతం అధికం అని ఐఎండీ తెలిపింది.

హైదరాబాద్‌లోని నాంపల్లిలో అధిక వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతం 501.8 మిమీతో పోలిస్తే 809.6 మిల్లీమీటర్లు నమోదైంది–.ఇది 61 శాతం ఎక్కువ. %×వీణ% హైదరాబాద్ సూచన ఈ వారం భారీ వర్షాల నుంచి ఉపశమనం పొందవచ్చని సూచించినప్పటికీ, ప్రస్తుత నైరుతి రుతుపవనాల సమయంలో తెలంగాణలో మరింత వర్షాలు కురిసే అవకాశం ఉంది. సెప్టెంబర్ నెలాఖరులో ఈ రుతుపవనాలు ముగుస్తాయి.